మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 12 సంచిక :354 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 15-05-2024 పేజీలు :4 వెల : 2రూ

# అంతా పాజిటివ్‌నే...

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఏపీలో ఎవరు అధికారంలోకి వచ్చినా వాళ్లతో సఖ్యతగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ =వఝుత్‌ష్ట్ర =వ౫౫ఎ%) పేర్కొన్నారు. అంతా పాజిటివ్ థింకింగ్ మాత్రమే.. నో నెగెటివ్ థింకింగ్ అని చెప్పారు. తన ప్రపంచం అంతా తెలంగాణనే అని అన్నారు. వంద సంవత్సరాలకు కావాల్సిన ప్రణాళిక అందించడమే తన లక్ష్యమని తెలిపారు. మండలాలు, రెవెన్యూ డివిజన్లను క్రమబద్ధీకరణ చేయాలని.. ఆ తర్వాత జిల్లాల ఏర్పాటు ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఇష్టానుసారంగా జిల్లాలు ఏర్పాటు చేశారని మండిపడ్డారు.కోటి జనాభా ఉన్న హైదరాబాద్‌కి, ఒక్క నియోజకవర్గం ఉన్న వనపర్తిని ఒక జిల్లాగా ఏర్పాటు చేశారని చెప్పారు. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అందుకే స్పెషల్‌గా పాలమూరు జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి



అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్‌ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ..



**నమస్తే హైదరాబాద్ :** రాజన్న సిరిసిల్ల : కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా ఒకటే అనుకుంటున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. రైతులు భగ్గున మండుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్‌కు తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# 12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తాం...




**నమస్తే హైదరాబాద్ :** జయశంకర్ భూపాలపల్లి, మే 14: జిల్లాలోని కాటారం మండలం దన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మదన్యమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

# 'తెలంగాణను కాంగ్రెస్ సంక్షోభంలోకి తీసుకెళ్తోంది'.



**నమస్తే హైదరాబాద్ :** బీజేపీకి 370, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు రాబోతున్నాయన్నారు బీజేపీ నేత లక్ష్మణ్. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలను, దేవళ్లపై పెట్టిన ఒట్టును ప్రజలు నమ్మలేదన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉంటే, హామీలు ఎలా అమలుచేస్తారని విమర్శించారు. హామీల అమలుకు ప్రతి ఏటా రూ. 2 లక్షల కోట్లు కావాలని వివరించారు. సీఎం రేవంత్ సైతం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి తీసుకెళ్తోందని ఘాటుగా స్పందించారు.ధరణి సమస్యల పరిష్కారానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. గ్యారేజ్ నుంచి కారు బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్‌కు డిపాజిట్లు దక్కడమే గగనమని తెలిపారు. కాంగ్రెస్‌లో, బీఆర్‌ఎస్ విలీనం ఖాయమన్నారు. రెండు పార్టీలు బీజేపీ గెలుపును ఆపేందుకు యత్నించాయని ఆరోపించారు. 2లో

## ఐదు నెలల పసి కందును పీక్కుతిన్న పెంపుడు కుక్క..!!



**నమస్తే హైదరాబాద్ :** దారుణం చోటుచేసుకుంది.. ముక్కుపచ్చలారని చిన్నారి ఉసురు తీసింది.. ఓ పెంపుడు కుక్క. ఒక్కసారిగా ఐదు నెలల పసివాడిపై దాడిచేసిన కుక్క.. పీక్కుతింది. ఒక్కసారిగా బాబుపై దాడి చేసి ముఖాన్ని కొరికి కొరికి చంపేసింది. ఈ దారుణం తెలంగాణలోని వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగింది. తాండూరు బసవేశ్వర్ నగర్లో నివసిస్తున్న దత్తు-లావణ్య దంపతులకు ఐదు నెలల బాబు ఉన్నాడు. వీళ్లు ఓ శునకాన్ని పెంచుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉన్నట్టుంది ఆ కుక్క చిన్నోడిపై విరుచుకుపడింది. ముఖంపై రక్తంకారేలా దారుణంగా కొరికేసింది. పెంపుడు కుక్క దాడిలో ఆ పసివాడు తల్లడిల్లాడు. ఇంతలో కేకలు విని తల్లిదండ్రులు హుటాహుటిన పరిగెత్తుకొచ్చారు. కానీ అప్పటికే జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. విగతజీవిగా మారిన పసివాడిని చూసి గుండెలుపలిగేలా రోదించారు తల్లిదండ్రులు..ఇంటికి కాపలా ఉంటుందని పెంచుకున్న కుక్క.. చిన్నోడిని పొట్టనపెట్టుకోవడంతో బంధువులు, స్థానికులు ఆగ్రహంతో ఊగిపోయారు. ఆ శునకాన్ని కొట్టికొట్టి చంపేశారు.

## బీఆర్‌ఎస్, బీజేపీ నుంచి టచ్‌లోకి

# ఎమ్మెల్యేలు.



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని.. ఎక్కడా అధికార దుర్వినియోగం జరగలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో తాము అధికారంలో ఉన్నాం కదా అని ఎవరికి ఇబ్బంది కలిగేంచేలా ప్రవర్తించలేదని చెప్పారు. పోలీసులు వ్యవస్థని దుర్వినియోగం చేయలేదన్నారు. స్వేచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం సక్సెస్ అయిందని తెలిపారు.తమ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివరించారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని బీజేపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అవాస్తవాలు మాట్లాడుతోందన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు షాక్..



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్‌ఎల్సీ కవితకుమరోసారి నిరాశే ఎదురైంది. నేటితో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం కీలక విచారణ జరిగింది. కవితకు మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును ఈడీ కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఈడీ తెలిపింది. దీంతో జుడీషియల్ కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై మే 20 న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు పేర్కొంది.కాగా ఢిల్లీ మద్యం స్కామ్‌లో మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ నేటితో (మంగళవారం) ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవితను అధికారులు కోర్టులో హాజరుపరిచారు.

# 'తెలంగాణను కాంగ్రెస్ సంక్షోభంలోకి తీసుకెళ్తోంది'.

కానీ తెలంగాణ ప్రజలు మోదీనామస్మరణ చేశారన్నారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం రేవంత్ సర్కారుకు ఆగస్ట్ సంక్షోభం తప్పదని హెచ్చరించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చుతుందన్న సీఎం రేవంత్ మాటలను ప్రజలు నమ్మలేదని చెప్పారు. హామీలు అమలుచేయకపోతే ప్రజలు కాదు, కాంగ్రెస్ నేతలే తిరగబడుతారని తెలిపారు.

# ఇన్సూరెన్స్ చెక్ అందచేసిన పిఏసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 14:తుంగతుర్తి నియోజక వర్గ పరిధి లోని నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన నాతి యాదమ్మ అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మరణించటం తో నామినీ అయినటువంటి నాతి సోమయ్య కు ప్రధాన మంత్రి భీమా ఇన్సూరెన్స్ డబ్బులు రూ.2,00,000/- ల ను సహకార బ్యాంక్ బ్రాంచ్ తుంగతుర్తి నందు సహకార సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు ద్వారా అంద జేయడం జరిగింది. అనంతరం గుడిపాటి సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు మేనేజర్ శ్రవణ్ కుమార్ , ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్ ,సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వర్లు యాదగిరి, గణేష్ పాల్గొన్నారు.

# వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచిన నిర్మాల గ్రామ యువత



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని నిర్మాల గ్రామానికి చెందిన ఎంపీటీసీ మేడ కళ్యాణి వారి భర్త మేడ వెంకటేష్ ఇటీవల మరణించగా. విషయం తెలుసుకున్న గ్రామ యువత మృతి చెందిన వెంకటేష్ కుటుంబానికి మేము సైతం అంటూ ఆ కుటుంబానికి అండగా నిలిచారు కష్టంలో ఉన్న వారిని ఆదుకోవడమే మా యువత ముందుకొచ్చింది. మృతి చెందిన వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి యువత తరపున 27500 రూపాయలు పిల్లల పేరు మీద డిపాజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ. నీ ర్మాలగ్రామంలో మేడ వెంకటేష్ చనిపోవడం చాలా బాధాకర విషయమని మా గ్రామం యువత తరపున మృతి చెందిన వెంకటేష్ వారి పిల్లల పేరు మీదడిపాజిట్ చేయడం జరిగిందన్నారు.

# ఎండల గురించి కవిత్యాలు రాసిన ఎండి రియాజ్



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన ఎండి రియాజ్ 9వ తరగతి చదువుకుంటూ రెండు సంవత్సరాల నుండి కవితలు రచనలు రాసి ప్రశంస పత్రం కూడా అందుకున్నాడు. ఎండి రియాజ్ చాలా పేద కుటుంబంలో పుట్టి అవార్డులు కూడా అందుకున్నాడు . ఆయన రాసిన ఎండల గురించి కవిత్వాలు-భగభగ మండుతుంది ఎండ . దానివల్ల పుడుతుంది భయం గుండెల ఏం చెయ్యాలో అర్థం కాదు ఈ ఎండకి నీరు తాగుతూనే ఉండాలి . గంట గంటకి ఎండలో తగులుతుంది వడదెబ్బ అందరూ ఈ ఎండకి అంటున్నారు అమ్మ. అబ్బా ఎండకి ఉండాలి నీడలో ప్రయత్నించాలి ఉండడానికి చల్లగాలిలో పోవాలి పోవాలి. ఈ ఎండలు ఎండ పోతే వేస్తాము దండలు. జాగ్రత్త పడండి ఎండకి నీడలో చల్ల గాలిలో ఉండండి ఈ మంటకి ఎండలో సెలవులు వచ్చాయని ఆడుకుంటారు జర పిల్లల్ని జాగ్రత్త చూడండి అమ్మలు . ఎంత చక్కగా రాశాడో కవిత్యాలు చూడండి ఎండి రియాజ్.

# మామిడి రైతులకు తప్పని.... దళారీల గోస...

- జిల్లాలో మామిడికాయలకు మార్కెట్ లేక రైతుల ఇబ్బందులు..
- ఎలాంటి అనుమతులు లేకుండా ఫ్రూట్స్ కంపెనీ పేరా మామిడి కొనుగోలు......
- చోద్యం చూస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు..








నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 14 :జిల్లాలో మామిడికాయలకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పించకపోవడంతో మామిడి తోటల యజమానులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మామిడి పూత నుండి కాయ వచ్చేంతవరకు లక్షలాది రూపాయలు మామిడి తోటలపై క్రిమిసంహారక మందుల కోసం వెచ్చిస్తే తీరా కాయలు తెంపి మార్కెట్ కు తరలిద్దామంటే జిల్లాలో మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో అనేకమంది రైతులు దళారులను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో మామిడి తోటలు ఎక్కువగా ఉన్నాయి. మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో అనేకమంది దళారులు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి హైదరాబాద్ రేట్ కె మీ మామిడికాయలను కొనుగోలు చేస్తామని రైతులను మోసం చేసి తీరా కాయలు దిగుమతి అనంతరం ధర ఎక్కువగా రాదని తాము చెప్పిన రేటుకే మామిడిని కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు తప్పని పరిస్థితుల్లో అట్టి కాయలను దళారికే విక్రయించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. తాజాగా మద్దిరాల మండల కేంద్రంలో ఓ దళారి ఏకంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండానే ఫ్రూట్ కంపెనీ పేరుతో దుకాణం తెరిచి రైతులను నిట్ట నిలువునా మోసం చేస్తున్నాడు దళారి ఏకంగా ఓ షెడ్డు ఏర్పాటు చేసి చుట్టుపక్కల మామిడి రైతుల కు మంచి రేటు పెడతానని ముందుగా నమ్మిస్తున్నాడు. ఆ తరువాత రైతు తీసుకొచ్చిన మామిడిని అక్రమ కాంటాలు వేస్తూ తనకు నచ్చిన రేటు వేస్తూ మామిడి రైతులను నిలువునా దోచుకుంటున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇవన్నీ మార్కెటింగ్ అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని ఆ దళారీ ఇచ్చే డబ్బులకు ఆశపడి చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గత సంవత్సరం మామిడి కాయలు ఇచ్చిన రైతులకు నేటికీ లక్షల రూపాయలు బాకీ ఉన్నట్టు సమాచారం ఇదేంటని ప్రశ్నించిన మామిడి రైతులను తనకు ఇష్టం వచ్చిన భాషను వాడుతూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. ఇతను రాత్రి సమయాల్లో కాంటాలు వేస్తూ తన ఇష్టం వచ్చిన రీతిలో మామిడికాయ లోడుల ధరను నిర్ణయిస్తూ, 100 కిలోల మామిడికాయలకు 10 నుంచి 20 కిలోల తరుగు పేరుతో తీస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు ,అంతేగాక వచ్చిన డబ్బులలో నూటికి పది శాతం కమిషన్ పేరా తీస్తూ మామిడి రైతులను దోచేస్తున్నాడని రైతులు వాపోతున్నారు .మామిడికాయ లోడులో కాయలన్నీ ఒకే సైజులో లేవని సగం లోడు ఖాళీ చేసిన తర్వాత తాను మొదట నిర్ణయించిన ధర కన్నా తగ్గించి ఇస్తే ఇవ్వండి లేకపోతే లేదని రైతులను నానా అవస్థలు పెట్టడంతో ఆ రాత్రి రైతులు ఎటు వెళ్లలేక దిగుమతి చేయక తప్పడం లేదు ఏది ఏమైనా జిల్లాలో మామిడి తోటలు అధికంగా ఉండడంతో మామిడికాయల మార్కెట్ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో మామిడికాయల దళారీల దందా మూడు పూలు వారు కాయలుగా ఉ ందని మామిడి రైతులు వాపోతున్నారు . పండించిన మామిడికాయలను మంచి ధర కోసం హైదరాబాదు వరంగల్ ప్రాంతాలకు తరలించాలంటే మామిడి రైతులకు రవాణా ఖర్చులు ఎక్కువ కావస్తుండడంతో దళారుల మాటలు నమ్మి మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ దందాలో మార్కెటింగ్ ఉన్నతాధికారుల ప్రమేయం ఉందని వారికి భారీ మొత్తంలో ముడుపులు అందుతున్నాయని మామిడి రైతులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం ఓ రైతు ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి బీఆర్ఎస్ నాయకుల అండదండలతో అట్టి దళారుని పోలీస్ స్టేషన్ కూడా పిలువకపోవడం విశేషం. గత మూడు సంవత్సరాల నుంచి యదేచ్చగా ఈ వ్యాపార దళారి మామిడి రైతులను నిలువునా దోచుకుంటున్నాడు. ఓ పత్రిక ప్రతినిధి ఇట్టి విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వెళ్లగా మామిడికాయలతో దాడి చేయించాడు ఆ వ్యాపారి . హైదరాబాదులో పడే రేటే పెడతానని నమ్మ పలకడంతో మామిడి రైతులు నమ్మి ఇక్కడికి వస్తే నిలువునా దోచుకుంటున్నాడు.

ప్రశాంత్ మామిడి రైతు. అర్వపల్లి మండలం.అర్వపల్లి గ్రామం.

మామిడికాయల కొనుగోలు కేంద్రం మద్దిరాలకు ఈ మధ్యన మామిడికాయలు తీసుకెళ్లగా, రాత్రి 9 గంటల సమయంలో కాయల పాట నిర్వహించారు. నేను తీసుకువెల్లిన కాయలకు ఒకటన్నుకు 25000 పాట పాడాడు, అనులోడు సమయంలో కాయల సైజు సరిగా లేదని ఒకటన్నుకు 10,000కి ఇస్తే ఇవ్వు లేకుంటే లేదని తేల్చి చెప్పాడు. దీంతో ఆ రాత్రి నేను ఆలోడును వరంగల్ తీసుకెళ్లాను అక్కడ ఒకటన్నుకు 40 వేలు పడింది. జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

సురేష్... జిల్లా మార్కెటింగ్ అధికారి .

మద్దిరాల మండల కేంద్రంలో విజయలక్ష్మి ఫ్రూట్స్ కంపెనీ పేరుతోనిర్వహిస్తున్న దానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు. అనుమతులు లేకుండా మామిడి నిమ్మ కాయలకు కొనుగోలు చేయడానికి . తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకొని కొనుగోలు నిర్వహించాలి దీనిపై చట్టపరంగా వ్యవహరిస్తామని తెలిపారు .

# ఎన్నికల నిర్వహణ సంతృప్తికరంగా జరిగింది..

**ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, జిల్లా ప్రజలకు సహకరించిన పాత్రికేయులకు అభినందనలు.....**




నమస్తే హైద్రాబాద్ , సూర్యాపేట పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరగడం పట్ల జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు వర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి మే 13వ తేదీ వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ సహకారాలు వారి భాగస్వామ్యం మరవలేనిదని ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని కలెక్టర్ అభినందించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషకరమని పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగినవి, ఎండలు తీవ్రంగా ఉన్నా కూడా ఎండను లెక్కచేయకుండా ఓటు హక్కు వినియోగించుకోవడంలో చైతన్యం చాటారని అందువల్ల గత పార్లమెంటు ఎన్నికల కంటే అధికంగా పోలింగ్ నమోదు జరిగిందని. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని హుజూర్నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 1,91,945 పోల్ కాగా 76.34% శాతం ,కోదాడలో 1,84,415 పోల్ కాగా 75.21 శాతం, సూర్యాపేటలో 1,78,378 పోల్ కాగా 73.07 శాతం, తుంగతుర్తి లో 1,92,005 పోల్ కాగా 74.06% శాతం నమోదు అయ్యాయని, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పురుషులు 3,70,026 ,మహిళలు 3,76,686, ట్రాన్స్జెండర్స్ 31 ఓట్లు పోలయ్యాయని, జిల్లాలో మొత్తం 1,000,012 ఓటర్లకు గాను 7,46, 743 మొత్తం పోలైనట్లుగా 74.67% నమోదయిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు


## బహుజనులంతా ఏకమై మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

నమస్తే హైదరాబాద్, సూర్యాపేట బహుజనులంతా ఏకమై మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించి మారోజు వీరన్న ఆశయాలను కొనసాగించాలని బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే పర్వతాలు పిలుపునిచ్చారు. మారోజు వీరన్న 25వ వర్ధంతి సందర్భంగా ఈనెల 16 నుంచి 30 వరకు గ్రామ గ్రామాన నిర్వహించే సభలను విజయవంతం చేయాలని మంగళవారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. మేమెంతమంది మాకు అంత వాటా అనగారిన కులాల అందరిదీ అదే బాట అంటూ మూడు దశాబ్దాల కిందటే మారోజు వీరన్న పోరాటం కొనసాగించాడన్నారు. కులగనన తప్పనిసరి అని చెప్పిన రాజకీయ అంశాలు వర్తమాన రాజకీయాలలో అజెండాగా ఉన్నాయన్నారు. ఈ నెల 16 నుంచి 30 వరకు నిర్వహించే మారోజు వీరన్న వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదల శ్రీనివాస్, బాణాల విజయ్ కుమార్, బహుజన మహాసభ ఉపాధ్యక్షులు మంద్ర మల్లయ్య,



బహుజన మహా సభ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకన్న, బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారగోని వెంకట్ యాదవ్, బాణాల విజయ్,బహుజన మహాసభ ప్రధాన కార్యదర్శి బుడిగం మల్లేష్ యాదవ్, కూలి రాయి సంఘం జిల్లా నాయకులు బొల్లం లింగయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు అమ్రు నాయక్ సిపియుఎస్ఐఆర్ఎం ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నియోజకవర్గంలో పోలింగ్ సరళిపై దృష్టి.



నమస్తే హైదరాబాద్ : ఉత్కంఠ భరితంగా సాగిన కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థులు పోలింగ్ సరళిపై దృష్టి పెట్టారు. గత ఎన్నికల లాగానే ఇప్పుడు కూడ 72 శాతం వరకు పోలింగ్ నమోదు అయ్యింది. స్థిరంగా ఉన్న పోలింగ్ పైనా , గెలుపోటముల పైనా లోతుగా అధ్యయనం చేస్తున్నారు. పోలింగ్ సరళి తమ విజయానికి దోహదం చేస్తుందని మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ధీమాని వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 72 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. గత ఎన్నికలలో కుడా ఇంచుమించుగా ఇదే పోలింగ్ శాతం నమోదు అయ్యింది. బిజేపి నుండి బండిసంజయ్, కాంగ్రెస్ నుండి వెలిచాల రాజేందర్ రావు, బిఆర్ఎస్ నుండి వినోద్ కుమార్ బరిలో ఉన్నారు. ఈ ముగ్గురు కూడా గెలుపుపై ధీమాని వ్యక్తం చేస్తున్నారు. ఈసారి గ్రామీణ ఓటర్లతో పాటు పట్టణ ఓటర్లు ఆసక్తిగా తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. కౌంటింగ్?కి మరో ఇరవై రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరింత లోతుగా విశ్లేషణ చేపడుతున్నారు.బీజేపీ అభ్యర్థి బండిసంజయ్ కేంద్ర ప్రభుత్వం పథకాలు, మోడి మానియా ,తాను చేసిన అభివృద్ధి విజయానికి దోహదపడుతాయని భావిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు బీజేపీ అనుకూలంగా ఓటు వేశారని అ పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేబట్టిన సంక్షేమ పథకాలు, అరుగ్యారంటీలు తమని ఆదరించాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతంలో ఓటింగ్ పెరగడంతో తమకే అనుకూలంగా ఉందని ధీమాతో ఉన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తలు, నేతలతో మాట్లాడి ఇన్ పుట్ తెప్పుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు, తమకు అనుకూలంగా ఉందని బిఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ముఖ్యంగా రైతులు, కార్మికులు తమ పార్టీకే ఓటు వేశారని బిఆర్ఎస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు పార్టీలు పోలింగ్, బూత్?ల వారిగా నమోదు అయిన ఓట్లు, తమకి వచ్చిన ఓట్లపై అరా తీస్తున్నారు. అసెంబ్లీల వారిగా నమోదు అయిన పోలింగ్ శాతం అనుకూల, ప్రతికూల అంశాలపై కుడా చర్చిస్తున్నారు. అంతే కాకుండా అయా పార్టీల అధిష్ఠానం కూడా కరీంనగర్ పార్లమెంటుపై దృష్టి సారించి పోలింగ్ సరళిని తెలుసుకోవడంలో నిమగ్నం అయ్యింది. ఎన్ని అంచనాలు వేసినప్పటికి జూన్ నాలుగున అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

## పోలింగ్ స్టేషన్లో అరుదైన ఘటన..

నమస్తే హైదరాబాద్ : నిర్మల్ జిల్లా ముదోల్ నియోజకవర్గం భైంసా పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల్లో అరుదైన ఘటన చోటు చేసుకుంది. సర్కార్ సినిమాను తలపించేలా ఒకరికి బదులుగా మరొకరు ఓటును వేయడంతో ఓటు హక్కును ఛాలెంజ్ చేసి తమ ఓటు హక్కును కాపాడుకున్నారు ఓ ముగ్గురు ఓటర్లు. భైంసా పట్టణంలోని ఆఫ్రిన్ బేగం(ఓటరు క్రమసంఖ్య1258), షేక్ అహ్మద్(ఓటరు క్రమసంఖ్య 653) అనే ఇద్దరు శ్రీ సరస్వతి శిశుమందిర్ కిసాన్ గల్లి ఉన్నత పాఠశాలలో బూత్ నంబర్ 151లో తన ఓటును వినియోగించుకునేందుకు వెళ్లగా.. అప్పటికే వారి ఓటు వేసి ఉండటంతో షాక్ అయ్యారు. ఎవరో తమకు బదులుగా ఓటు వేసి.. సంతకం కూడా చేసి వెళ్లడంతో ఆ ఇద్దరు ఓటర్లు నిరాశకు గురయ్యారు. తమకు బదులుగా మరొకరు ఓటు వేశారని.. అలా ఎలా వేశారంటూ ఎలక్షన్ అధికారులను నిలదీశారు. విషయం తెలుసుకున్న పి.ఓ అధికారి ఆ ఇద్దరికి టెండర్ బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని సూచించారు.దీంతో ఓటును సవాల్ చేసి.. టెండర్ ఓటును వినియోగించుకున్నారు ఈ ఇద్దరు. అందుకు సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించారు ఆ ఇద్దరు ఓటర్లు. అయితే ఇలా టెండర్ ఓటు వినియోగించుకున్న వారికి ఈవీఎం ద్వారా కాకుండా.. బ్యాలెట్ ద్వారా.. ఫారం 17 (బి) లో పేరు వివరాలు నింపి సంతకం చేసి, 49(పి)ప్రకారం అన్ని గుర్తులు కల్గిన ప్రత్యేక టెండర్ బ్యాలెట్ పేపర్ ను ఇవ్వగా, అభ్యర్థులు తమ ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే సాధారణంగా ఇలా 49(పి) సెక్షన్ ద్వారా ఓటు హక్కును





వినియోగించుకున్న వారు అత్యల్పమని.. దేశ వ్యాప్తంగా ఇలా ఓటు వేసిన వారి సంఖ్య వేళ్ల మీద లెక్కించేంత మాత్రనే ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు. అయితే చాలామంది ఓట్లు గల్లంతైనా, దొంగ ఓట్లు వేసినా.. నిజమైన ఓటర్లకు 49(పి) గురించి ఎక్కువగా తెలియకపోవడం కూడా ఇందుకు ఓ కారణం అని తెలిపారు.అసలు టెండర్ ఓటు అంటే ఏంటి.. ఎలా వేయాలి.?ఎన్నికల్లో.. ఓటర్ల జాబితాలో కొందరి పేర్లు గల్లంతవడం.. మరికొందరు ఒకరికి బదులుగా మరొకరు దొంగ ఓట్లు వేయడం జరుగుతూనే ఉంటాయి. అలాంటి వారు తమ ఓటు హక్కును సవాల్ చేసి ఓటు హక్కు వినియోగించుకోవడమే టెండర్ ఓటు అంటే. భైంసాలో కూడా అదే జరిగింది. ఇక్కడ ఓటు హక్కు ఉన్న ఓటర్?కు బదులుగా మరొకరు దొంగ ఓటు వేయడంతో సవాల్ చేసి టెండర్ ఓటు వేశారు ఓటర్. దొంగ ఓటును సవాల్ చేసేందుకు పరిష్కారమే సెక్షన్ 49(పి). కేంద్ర ఎన్నికల సంఘం.. 1961లో సెక్షన్ 49(పి) ను అమల్లోకి తీసుకువచ్చింది. పోలింగ్ రోజు మీ ఓటును వేరే వారు వేశారని తెలిస్తే.. సెక్షన్ 49(పి) ద్వారా మీరు మళ్లీ ఓటు వేయొచ్చు. అదెలా అంటే.. మీ ఓటు వేరేవాళ్లు వేశారని తెలిసిన వెంటనే ముందు ప్రిసైడింగ్ అధికారిని కలవాలి. మీ ఓటు ఇతరులు వినియోగించుకున్నారని.. ప్రిసైడింగ్ అధికారి ముందు నిరూపించుకోవాలి. దాని కోసం ఓటరు గుర్తింపు కార్డు లేదా ఎన్నికల సంఘం అనుమతిచ్చిన ఐడీ కార్డులను చూపించాలి.

## మోదీ పేరు ప్రతిపాదించిన ఆ నలుగురు ఎవరో తెలుసా?






నమస్తే హైదరాబాద్ : హిందువుల అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రం.. ముక్తిధామం వారణాసిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి నామినేషన్ దాఖలు చేశారు. తొలిసారిగా 2014లో గుజరాత్ ముఖ్యమంత్రి హోదాలో వారణాసి లోక్‌సభ స్థానానికి నామినేషన్ వేసిన మోదీ, ఆ తర్వాత ప్రధానిగా 2019లో నామినేషన్ దాఖలు చేశారు. ఈసారి నామినేషన్ కార్యక్రమాన్ని ఓ భారీ వేడుకలా మార్చారు. దాదాపు 12 మంది ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, భారతీయ జనతా పార్టీ (%బీజేపీ%) అగ్రనాయకత్వంతో పాటు నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (%డీఏ%) మిత్రపక్షాలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఎన్నికలకు ముందే తమ సత్తా చాటే ప్రయత్నం చేశారు. హిందువుల పవిత్ర నది గంగ ఆవిర్భవించిన రోజుగా చెప్పుకునే 'గంగా సప్తమి' సందర్భంగా ఆయన తొలుత దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్రూజ్‌లో నమో ఘాట్ వరకు వెళ్లిన మోదీ, కాలభైరవ ఆలయంలోనూ పూజలు నిర్వహించారు. ఆ తర్వాత నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైనవారిలో తెలుగు రాష్ట్రాల నుంచి తెలుగుదేశం పార్టీ (%ఇ%) అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఉన్నారు. అట్టహాసంగా జరిగిన నామినేషన్ కార్యక్రమంలో గమనించాల్సిన ముఖ్యమైన విషయం.. ఈసారి ఆయన్ను వారణాసి అభ్యర్థిగా ప్రతిపాదిస్తూ సంతకాలు చేసిన ఆ నలుగురు ఎవరు? వారితోనే ప్రతిపాదన చేయించడం వెనుక వ్యూహం ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానం వెతికే ప్రయత్నం చేస్తే.. ఆసక్తికర విషయాలు వెలుగులోకివచ్చాయి.తనను వారణాసి అభ్యర్థిగా ప్రతిపాదించేవారిని ఎంపిక చేసే విషయంలోనూ నరేంద్ర మోదీ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. వివిధ వర్గాలు, ప్రాంతాల మధ్య సమతౌల్యం పాటిస్తూ.. పార్టీ కోసం నిస్వార్థంగా అహర్నిశలు పనిచేస్తున్న కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ ఈ కూర్పు జరిగింది. మోదీ నామినేషన్ పత్రాల్లో ప్రతిపాదకులుగా సంతకాలు చేసినవారిలో బైజ్‌నాథ్ పటేల్, గణేశ్వర్ శాస్త్రి ద్రవిడ్, లాల్‌చంద్ కుష్వాహా, సంజయ్ సోంకర్ ముఖ్యులు. వీరు వేర్వేరు సామాజిక వర్గాలకు, వేర్వేరు ప్రాంతాలకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు.

బైజ్‌నాథ్ పటేల్..

ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోహనియా-సేవాపురి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పార్టీ కార్యకర్త బైజ్‌నాథ్ పటేల్. ఆయన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం కంటే ముందు ఉన్న జనసంఘ్ కాలం నుంచి పార్టీ కార్యకర్తగా ఉన్నారు. ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరినవారి ప్రభావం పెరిగిందని, తనలాంటి కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ మధ్య బైజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. పటేల్ అసంతృప్తిని గమనించిన మోదీ వ్యూహాత్మకంగా ఆయన్ను ప్రతిపాదకుల జాబితాలో చేర్చి మొదటి స్థానం ఇచ్చారు. తద్వారా మొదటి నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇచ్చినట్లయింది. బైజ్‌నాథ్ పటేల్ నివాసముండే రోహనియా-సేవాపురి అసెంబ్లీ నియోజకవర్గం.. మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోనే ఉంది. పైగా పటేల్ ఓటర్లు 2 లక్షలకు పైగా ఉన్నారు. మోదీ తాజా చర్య వీరందరినీ ఆకట్టుకోవడంలో మాస్టర్ స్ట్రోక్‌లా పనిచేస్తుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.

## మరో నాలుగు రోజులు వర్షాలే..!




నమస్తే హైదరాబాద్ : ఈ నెల 18 వరకు తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్‌లో వర్షాలు కురిసే వానలు పడుతాయని గంటకు 40-50 కిలోమీటర్ల గాలులు వీచే అవకాశాలున్నాయని చెప్పింది.అలాగే, సిద్దిపేట, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డికి వానలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. 17న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వానలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. 18న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో వానలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇవాళ ఉదయం ఖమ్మం, వనపర్తి, సూర్యాపేట, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

# సినిమా



## అప్పులు కాదు.. ఆస్తులే ఎక్కువ..






బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈసారి బీజేపీ తరుపున లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తుంది బీటౌన్ క్వీన్. కొన్నేళ్లుగా బీజేపీ పార్టీకి అనుకూలంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న కంగనా.. ఎట్టకేలకు అదే పార్టీ తరపున లోక్‌సభ ఎన్నికలకు టిక్కెట్ అందుకుంది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజకవర్గం నుంచి కంగానా పోటీ చేస్తుంది. కొన్ని రోజులుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటుంది. ఈరోజు మే 14న కంగనా నామినేషన్ పత్రాలను దాఖలు చేసింది. ఈ క్రమంలోనే తన ఆస్తి, వ్యక్తిగత విషయాలను వెల్లడించింది. కొన్ని రోజుల క్రితం తన ఆస్తినంతా అమ్మేసి ఎమర్జెన్సీ సినిమా నిర్మించినట్లు తెలిపింది కంగనా. కానీ ఈరోజు అధికారిక ఆస్తి వివరాల్లో మాత్రం అప్పుల కంటే 10 రేట్లు ఎక్కువ స్థిరఆస్తులు, వారసత్వ ఆస్తులు ఉన్నట్లు తెలిసింది. 2022-23లో కంగనా 4.12 కోట్లు సంపాదించింది. 2021-22లో 12 కోట్ల ఆదాయం సంపాదించింది. కంగనాపై ఎనిమిది కేసులు నమోదయ్యాయి. వాటిలో పరువు నష్టం, మతాల మధ్య శత్రుత్వం పెంచే ప్రయత్నాలు, మతపరమైన మనోభావాలకు హాని కలిగించడం, మోసం వంటి కేసులు ఉన్నాయి. అలాగే కంగనా వద్ద రూ. 2 లక్షలు ఉన్నాయి. బ్యాంకుల్లో రెండు కోట్ల రూపాయలున్నాయి. ఇవే కాకుండా ఆమె 50 ఎల్‌ఐసీ పాలసీలు చేసింది. ఈ 50 ఎల్‌ఐసీ పాలసీల మెచ్యూరిటీ మొత్తం రూ. 5 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే సొంత నిర్మాణ సంస్థ మణికర్ణిక ఫిల్మ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 1.21 కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టింది. అంతేకాకుండా తన తమ్ముడు, సోదరి రంగోలి, తండ్రి తదితరులకు రూ. 9.50 కోట్ల వరకు అప్పుగా ఇచ్చినట్లు తెలిపింది. కంగనా రనౌత్ పేరు మీద నాలుగు వాహనాలు ఉన్నాయి, అందులో ఒకటి వెస్పా స్కూటర్. మిగతా మూడు వాహనాల మొత్తం విలువ రూ. 5.48 కోట్లు. కంగనా వద్ద 6.70 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నాయి. వీటి మొత్తం విలువ 5 కోట్ల రూపాయలు. 3 కోట్ల విలువైన వజ్రాభరణాలు. 60 కిలోల వెండి వస్తువులు ఉన్నాయి. వాటి విలువ 50 లక్షల రూపాయలు. కంగనా రనౌత్ మొత్తం వారసత్వం 28.73 కోట్లు. కంగనాకు వ్యవసాయ భూమి లేదు. ముంబై, మనాలి, హిమాచల్ ప్రదేశ్‌లో రెండు భవనాలు ఉన్నాయి. . వీటి ప్రస్తుత మొత్తం విలువ రూ. 31.42 కోట్లు. కమర్షియల్, రెసిడెన్షియల్ మొత్తం ఆస్తి విలువ రూ. 62.98 కోట్లు. అలాగే ఆమె పేరు మీద రూ. 15.58 కోట్ల అప్పు ఉన్నట్లు సమాచారం. నిర్మాణ సంస్థ అద్దె (లీజు) కోసం 1.80 కోట్ల రూపాయలు ఇచ్చింది. ఇప్పటివరకు కంగాన మొత్తం రూ. 154.57 కోట్లు సంపాదించింది. అలాగే అప్పు రూ. 17.38 కోట్లు ఉన్నట్లు తెలిపింది.

## రాత్రి మిగిలిన చపాతీ పడేస్తున్నారా..?





ముందు రోజు రాత్రి భోజనంలో మిగిలిపోయిన రోటీని మర్నాడు తింటే ఏమవుతుంది..? ఇలా మిగిలిపోయిన రోటీ, చపాతీలను ఆ మార్నడు తింటే ఏమవుతుందో తెలుసా..? అయితే, చాలా మంది ఇలా మిగిలిపోయిన చపాతీలు తినేందుకు భయపడుతుంటారు. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తే ప్రమాదం ఉంటుందని ఆందోళన చెందుతుంటారు. కానీ, దీన్ని తినడం వల్ల మధుమేహం, బరువు పెరగడం వంటి అనేక సమస్యలు నయం అవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. మిగిలిపోయిన చాపాతీలు ఆ మర్నాడు తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం..ప్రతి ఒక్కరూ అప్పుడే పాన్ మీద నుంచి తీసిన వేడి వేడి రోటీని తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రి మిగిలిపోయిన పాత రోటీ విషయానికి వస్తే, చాలా మంది ఆకలిని చంపేసుకుంటుంటారు. కానీ, రాత్రి మిగిలిన చపాతీ మన రోగనిరోధక శక్తిని పెంచుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అందుకని రాత్రి మిగిలిపోయిన రోటీని మళ్లీ నూనె పోసి వేడిచేయటం కాకుండా అలాగే తినాలని చెబుతున్నారు. మిగిలిపోయిన రోటీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. మీకు మలబద్ధకం సమస్య ఉంటే,ఇలా రాత్రి మిగిలిపోయిన చపాతీ తింటే మంచిది. ఉదయాన్నే దీన్ని తినడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యల నుంచి కూడా బయటపడవచ్చు.బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. బరువును నియంత్రించడంలో ఇలా సద్ది రొట్టె తినడం ప్రయోజనకరంగా ఉంటుంది . తాజా రొట్టెతో పోలిస్తే సద్ది రొట్టెలో తక్కువ కేలరీలు ఉన్నాయి. త్వరగా బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి సహాయపడుతుంది. అంతేకాదు.. రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. మధుమేహ రోగులకు ఉదయం పాలతో మంచి అల్పాహారంగా పనిచేస్తుంది. కానీ, అందులో పంచదార వేసుకోవద్దని గుర్తుంచుకోవాలి.

## వీటిని మామిడిపండ్లతో కలిపి తిన్నారంటే..



పండ్లకు రారాజు మామిడి. వేసవి వచ్చిందంటే చాలు.. అందరూ కూడా నోరూరించే మామిడిపండ్లను తెగ లాగించేస్తుంటారు. మామిడిలో విటమిన్ ఎ, సితో పాటు ఐరన్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తాయి. అయితే మామిడితో పాటు కొన్ని ఆహార పదార్థాలను తింటే.. కచ్చితంగా లేనిపోని అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నట్టే. మరి అవేంటంటే.?మామిడి పండ్లు తిన్న వెంటనే పెరుగు తినడం సరికాదని వైద్యులు చెబుతున్నారు. ఈ రెండింటిని కలిపి తినడం వల్ల ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్ తయారయ్యి.. శరీరానికి చాలా సమస్యలు తెచ్చిపెడుతుందట. అలాగే మామిడితో పాటు మిరపకాయలు తిన్నా.. కడుపు, చర్మ వ్యాధులకు దారి తీస్తుందని వైద్యుల సూచన. మామిడి, కాకరకాయ కలిపి తినడం వల్ల వికారం, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుందట.ఇక మామిడి తిన్న వెంటనే శీతల పానీయాలు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని డాక్టర్లు చెబుతున్నారు. డయాబెటిక్ రోగులకు ఇది చాలా ప్రమాదకరమని అంటున్నారు. అటు మామిడి తిన్న తర్వాత నీరు తాగితే కడుపు నొప్పి, గ్యాస్, అసిడిటీ ఏర్పడతాయట.అందుకే మామిడి తిన్న అరగంటకు నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ బదులుగా వైట్‌రైస్ తింటున్నారా.?



ఈ ఉరుకుల పరుగుల జీవితంలో పొద్దున్న లేచిన మొదలు.. నైట్ నిద్రపోయేవరకు ఎవరు ఏమి చేస్తున్నారో..? ఏ టైంకి ఏది తింటున్నారో.? ఎవ్వరికీ అర్థం కావట్లేదు. సాధారణంగా అందరూ మార్నింగ్ 10 గంటలలోపు టిఫిన్ తింటుంటే.. ఈకాలం యువత దాదాపుగా 11 గంటలకు తమ బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తి చేస్తున్నారు. సరే ఇదంతా పక్కనపెట్టండి.. ఇప్పుడంటే టిఫిన్స్ అవి ఉన్నాయ్ గానీ.. కొన్ని సంవత్సరాల క్రితం మన పూర్వీకులు టిఫిన్ చేయకుండా ఉదయాన్నే వైట్ రైస్ తిని కూలీ పనులకు వెళ్తుండేవారట. ఆ సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇన్‌ఫ్యాక్ట్ మన కంటే.. వారి శారీరిక బలమే ఎక్కువ అని చెప్పొచ్చు.అయితే ఇప్పటి జనరేషన్ టిఫిన్ బదులుగా అన్నం తింటే.. అధిక బరువు పెరుగుతారని.. అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతుంటారు. మరి ఇంతకీ ఉదయాన్నే అన్నం తినడం మంచిదా.? కాదా.? ఉదయాన్నే అన్నం తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కానీ వైట్ రైస్ మోతాదు తక్కువ ఉండేలా చూసుకోవాలి. మనం పొద్దునే లేచిన వెంటనే శరీరానికి చురుకుదనం కావాలి. అలాగే శక్తి కూడా చాలా అవసరం. ఈ సమయంలో బరువును కంట్రోల్ చేసుకోవాలనుకునే వారు.. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట అన్నం తింటే.. రక్తంలోని చక్కెర స్థాయి కంట్రోల్‌లో ఉంటుంది. అయితే ఆ మార్నింగ్ సమయంలో అన్నం మోతాదు కూడా తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఉదయం పూట అన్నం మోతాదు ఎక్కువగా ఉంటే.. లేనిపోని సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా ఆహార పదార్థం ఏదైనా.. తక్కువ మోతాదులో తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది. ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఏ ఆహారమైనా.. మోతాదుకు మించి తింటే.. లేనిపోనీ ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

## పసుపు పాలా..? పసుపు నీళ్లా..? ఆరోగ్యానికి ఏది బెటర్..





పసుపులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. అందుకే పసుపును ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. వాస్తాయి.. పసుపు ఒక మసాలా దినుసు.. దీనిని పురాతన కాలం నుంచి వంటలలో ఉపయోగిస్తున్నారు. పుసుపు వివిధ జీవన ప్రక్రియలకు తోడ్పడే యాంటీ బయోటిక్, కాన్సర్ నిరోధక, ఇన్‌ఫ్లమేషన్ నిరోధించేవి, ట్యూమర్ కలుగకుండా వుండే, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. అనేక వ్యాధులతో పోరాడటానికి, మంచి ఆరోగ్యాన్ని అంటే మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుంది. అయితే, పసుపు ప్రయోజనాలను పొందే విషయానికి వస్తే, రెండు ప్రసిద్ధ ఎంపికలు ఉన్నాయి.. చాలా మంది పసుపు పాలు లేదా పసుపు నీరు.. తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ కూడా ఆరోగ్యానికి మంచిదే.. రెండు పానీయాలు చాలా ప్రయోజనాలను అందిస్తాయి.. అయితే ఏది మంచిది? దేని వల్ల ఎక్కువ ప్రయోజనాలు అందుతాయి అనే విషయాలపై తరచూ సందేహం వ్యక్తమవుతుంటుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..